విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

మన వార్త తెలుగు దినపత్రిక పక్షాన...




హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 13 జనవరి 2025 పేజీలు : 8 వెల : 2.00

## ఒకే వేదికపై ప్రధాన పార్టీల నాయకులు..



**మన వార్త** తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఘటన అందరినీ ఆకట్టుకుంది. భాగ్యనగరంలో బీజేపీ నేత, మహారాష్ట్ర విద్యాసాగర్‌రావు రచించిన "ఉనిక చెన్నమనేని స్వీయ చరిత్ర" అనే పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రముఖ పార్టీల నుంచి నేతలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండిసంజయ్‌కుమార్, గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు, మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ లక్ష్మణ్, రచయిత అందెశ్రీ, బీఆర్ఎస్ నేత బోయిన్ పల్లి వినోద్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. సందర్భానుసారం పార్టీల ఐఖ్యతను అన్ని పార్టీల నాయకులూ ప్రశంసించారు. చాలా పనులు మానుకొని ఈ సమావేశానికి ఇంత సమయం కేటాయించిన సీఎం రేవంత్‌రెడ్డిని అందరూ ప్రశంసించారు. "పాలక పక్షానికి ప్రతిపక్షానికి అంత వ్యాత్యాసం లేదు.. ప్రజా సమస్యలపై కొట్లాడతాం.. కక్షల పెంచుకోవద్దు. జాతీయ పథకం ఎలాగైతే రెపరెపలాడుతుందో ఈ వేదిక కూడా అన్ని పార్టీల నాయకులతో రెపరెప లాడుతోంది." అని విద్యాసాగర్ రావు అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పక్ష మంత్రితో మాట్లాడి ఎలా పని చేశారో మాజీ గవర్నర్ గుర్తు చేశారు. పార్టీల ఐఖ్యతను కొనియాడారు. ఈ సమావేశంలో అన్ని పార్టీల నాయకులు మాట్లాడారు. గవర్నర్ హర్యానా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. "ఎలాంటి అరమరికలు లేకుండా పుస్తక ఆవిష్కరణకు సీఎం రేవంత్ రెడ్డి రావడం సంతోషం. ఒక పార్టీ వాళ్ళు ఇంకో పార్టీ వారితో కలిస్తే అనుమానాలు వస్తాయి%ా% ఉంటారా? పోతారా? అని అనుకుంటారు. నన్ను మొదటి సారిగా కారులో తీసుకెళ్లింది విద్యాసాగర్ రావు. ఏ రోజు కూడా మా ఇద్దరి మధ్య మనస్పర్థలు రాలేదు. గోదావరి నీళ్ళను వాడుకోవడానికి ఇంకో ప్రాజెక్ట్ ను తీసుకోవాలని రేవంత్ రెడ్డిని కోరుతున్నాను. లిఫ్ట్ కాకుండా లాడర్ సిస్టమ్ లో వెళ్తే బాగుంటుంది." అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ప్రతి పక్షం, పాలక పక్షం కలిస్తేనే ప్రభుత్వమని అన్నారు. "సభలో పాలక పక్ష నేతకు ఎంత ప్రాధాన్యం ఉండేదో ప్రతి పక్ష నేతకు అంతే ప్రాధాన్యం ఉ ండేది%ా% కాల క్రమేణా ఆ స్ఫూర్తిని కోల్పోయాం.. సభలో ఇప్పటి వరకు ఒక ప్రతిపక్ష సభ్యున్ని మేము సస్పెండ్ చేయలేదు. గోదావరి పై నిర్మించిన ప్రాజెక్ట్ ల గురించి అందరికీ తెలుసు. గోదావరి జలాల సద్వినియోగం కోసం విద్యాసాగర్ రావు అనుభవం రాష్ట్రానికి అవసరం. ఫడ్నవీస్ మహారాష్ట్ర సీఎంగా ఉ న్నారు. వారితో మాట్లాడి భూ సేకరణకు సహకరించాలి. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత రాష్ట్ర అభివృద్ధిపైనే నా ధ్యాస ఉంటుంది. దేశ అభివృద్ధికి తెలంగాణ నుంచి వన్ ట్రిలియన్ ఎకానమీ అందిస్తానని మోడీకి చెప్పా. అందుకోసం కేంద్ర సహకారం కావాలని కోరా. రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్, హైద్రాబాద్ మెట్రో పొడిగించాలని కోరా. డ్రై పోర్ట్ అనుమతి కావాలని విజ్ఞప్తి చేశా. ఆటోమొబైల్ ఇండస్ట్రీకి సహకరించాలని విన్నవించా. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మోడీ మంజూరు చేశారు.. పనులు వేగవంతం చేయాలి. ప్రపంచంతో పోటీ పడాలని అంటే బండి సంజయ్ మెట్రో రైల్ పొడిగింపు విస్తరణ కోసం అనుమతి తేవాలి.. తమిళనాడులో అన్ని పార్టీలు ఒక్కటై పని చేస్తాయి.. జల్లి కట్టుపై అన్ని పార్టీలు ఒకట అయ్యాయి.. స్టేట్ ఇష్యూలపై అన్ని పార్టీలు ఇక్కడ కూడా కలిసి పని చేద్దాం." అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## వచ్చే నెల నుంచి

### అందరికీ సన్న బియ్యం..: మంత్రి ఉత్తమ్



**మన వార్త** సంక్రాంతి పండుగ తర్వాత రైతులందరికీ రైతు భరోసా కింద ఒక ఎకరానికి రూ. 12 వేలు అమలు చేస్తామని కానీ గత ప్రభుత్వం రైతులకు పదివేల అందించిందని గుర్తు చేస్తూ తాము వ్యవసాయానికి యోగ్యానికి అనుకూలమైన భూములకు పంటలు వేసిన చేయకున్న 12 వేల రూపాయలను సంక్రాంతి తర్వాత అమలు చేస్తామని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్ల పట్టణం మండలం లో ఆయన పర్యటించి 18.57 కోట్ల రూపాయల పనులకు ఆయన జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ కలిసి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రైతు కూలీలకి 12000 అందజేస్తామని, అర్హులైన అందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు ఇస్తామని అన్నారు. వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డు ఇచ్చి ఒక్కొక్కరికి 6 కేజీల సన్న బియ్యం అందిస్తామన్నారు. రైతుల పట్ల రైతు కూలీల పట్ల యువత పట్ల మహిళల పట్ల సమాజం ఇంత శ్రద్ధ వహించే ప్రభుత్వ వింత వరకు చూడలేదన్నారు . అందరి సంపూర్ణ మద్దతు ప్రభుత్వానికి ఉండాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాల కాంగ్రెస్ కు కంచుకోట అని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% ఫలితాలు రావాలన్నారు. ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం సామాజిక న్యాయం సమానంగా తీసుకుని వెళుతుందన్నారు. బీసీ,ఎస్సీ వర్గీకరణ చేసి అందరికీ సమానంగా న్యాయం జరిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ ఏర్పడిన వెంటనే 55 వేల ఇచ్చామని మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని ప్రతి ఒక్కరికి మెడికల్ ఇన్సూరెన్స్ 10 లక్షల వరకు చేస్తున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంత అభివృద్ధి సంక్షేమం చేయలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేబినెట్ మంత్రులు అంతా కలిసి 24 గంటలు 365 రోజులు ప్రజల మేలు కోసం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## నోరు అదుపులో పెట్టుకో

### కౌశిక్ రెడ్డికి బల్మూరి వెంకట్ వార్నింగ్




**మన వార్త** కరీంనగర్ కలెక్టరేట్ ఘటనపై రియాక్ట్ అయ్యారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. నోరు అదుపులో పెట్టుకుని ఒక ఎమ్మెల్యేలా ప్రవర్తించాలని కౌశిక్ రెడ్డికి వార్నింగ్ ఇచ్చారు. మీడియాలోకి రావడానికే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్టంట్లు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఎప్పుడు, ఎక్కడ, ఎవరితో ఎలా మాట్లాడాలో కౌశిక్ రెడ్డికి తెలియదన్నారు. పార్టీలపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దళితులను మోసం చేసిందే బీఆర్ఎస్ అని అన్నారు బల్మూరి. ఎమ్మెల్యే కౌశిక్ వీధి రౌడివలే ప్రవర్తించకూడదన్నారు. కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కలెక్టరేట్లో ఆదివారం (జనవరి 12) జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అడ్డుకున్నాడు. "నువ్వు ఏ పార్టీలో గెలిచి, ఏ పార్టీలోకి వెళ్లావు. అసలు నీది ఏ పార్టీ" అంటూ కౌశిక్ రెడ్డి నిలదీశాడు. దీంతో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం జరిగింది. మంత్రుల ముందే ఇద్దరు ఎమ్మెల్యేలు ఒకరిని ఒకరు తోసుకున్నారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సమావేశం నుండి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని బయటకు లాక్కెళ్లారు. కౌశిక్ రెడ్డి, సంజయ్?ల వాగ్వాదంతో సమావేశంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. మరో వైపు ఈ వివాదంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఇలాంటి ఘటన ఎప్పుడు చూడలే.. కౌశిక్ రెడ్డిపై ఉత్తమ్ ఫైర్




**మన వార్త** ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్‌ల వాగ్వాదంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా సమీక్ష సమావేశంలో కౌశిక్ రెడ్డి ప్రవర్తన హేయనియమని కౌశిక్ రెడ్డి తీరు సరైందని కాదని మండిపడ్డారు. తన ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి సంఘటన ఎప్పుడు చూడలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇది పార్టీలకతీతంగా జరిగిన అధికారిక సమావేశం. ఈ మీటింగ్‌కు అన్ని పార్టీల వారిని మేమే ఆహ్వానించామని తెలిపారు. అయితే, దీనిని సమావేశాన్ని డైవర్ట్ చేయడానికి జరిగిన కుట్రగా భావిస్తున్నామని లేదంటే రాజకీయ కారణాలతో ఇలాంటి చర్యలకు దిగినట్లు అనుమానం ఉందన్నారు. ఏదేమైనా జిల్లా రివ్యూ మీటింగ్‌లో ఈ రోజు జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం హాట్ హాట్ సాగింది. కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమీక్షలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అడ్డుకున్నాడు. "నువ్వు ఏ పార్టీలో గెలిచి, ఏ పార్టీలోకి వెళ్లావు. అసలు నీది ఏ పార్టీ" అంటూ కౌశిక్ రెడ్డి నిలదీశాడు. దీంతో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం జరిగింది. మంత్రుల ముందే ఇద్దరు ఎమ్మెల్యేలు ఒకరిని ఒకరు తోసుకున్నారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సమావేశం నుండి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బయటకు లాక్కెళ్లారు. కౌశిక్ రెడ్డి, సంజయ్‌ల వాగ్వాదంతో సమావేశంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## యుద్ధ ప్రాతిపదికన ఆసుపత్రి అభివృద్ధి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. జనవరి 12. మన వార్త ప్రతినిధి** :యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రతి ఆదివారం చేపట్టే శ్రమదానం కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో జరిగిన శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆసుపత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉ ఒడడం చూసి అసహనం వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్ ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి ముడా మరియు మున్సిపాలిటీ లో నుంచి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కాస్త శ్రద్ధ చూపించి ఉంటే ఇంత సమస్యలు జఠిలం అయ్యి ఉండేది కాదని ఆయన మండిపడ్డారు. కచ్చితంగా శానిటేషన్, డ్రైనేజ్, నిరుపయోగంగా ఉన్న పాత సామాగ్రి లను తొలగించడం వంటి కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఆరు నెలల్లో ఆసుపత్రి ని మెరుగుపరిచి ఆసుపత్రి లో మెరుగైన సేవలు అందించే విధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేద ప్రజలకు ఎందరికో ఉపయోగపడే ఈ ఆసుపత్రి ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాం అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆసుపత్రి అభివృద్ధికి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రతి నెల 1 వ తేదీ మరియు 15 వ తేదీన ఆసుపత్రి లో క్లీన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టి మున్సిపల్ చైర్మన్, ముడా చైర్మన్ ఇద్దరు పర్యవేక్షణ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి లో విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించమని కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సిహెచ్ఓ రాము నాయక్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్ , నాయకులు రాములు యాదవ్, ఫయాస్, మోయిస్, లీడర్ రఘు, కౌన్సిలర్లు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి



**గండీడ్. జనవరి 12. మన వార్త ప్రతినిధి** : గండీడ్ మండల కేంద్రంలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో రాంలీల్ మైదానంలో ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా యువజన సంఘం గ్రామ పెద్దలు వివేకానంద చిత్రపటానికి నారికేళం, పూలమాలలు సమర్పించడం జరిగింది. యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ ..స్వామి వివేకానంద అతి చిన్న వయసులోనే ప్రపంచ మహాసభలు జరుగుతున్న చికాగో నగరంలో ప్రసంగిస్తూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పి ప్రపంచ దేశాల్లో గొప్ప పేరు ప్రఖ్యాతలు సంపాదించారు.సమాజం కోసం అందరూ కూడా వారి ఆశయాలను నెరవేర్చాలని చెప్పాడు. బలమే జీవనం బలహీనతే మరణం అన్నారని కనుక ప్రజలందరూ కూడా ఐకమత్యంగా ఉండి గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని సమాజంలో మంచి పేరు, ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అనేమోని కృష్ణయ్య నీరటి రాములు బోయిని శ్రీనివాస్ బద్దుల యాదయ్య శివకుమార్ విజయ్ కుమార్ ఆంజనేయులు రాములు రవి గిరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వట్టెంల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్



**వేములవాడ జనవరి 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**వేములవాడ రూరల్ మండలం వట్టెంలా గ్రామంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలపై అలవాటు పడకుండా క్రీడలు దోహదపడతాయని , చాలా రోజుల తర్వాత యువకులు ఒకే వేదికపై కలిసి పాల్గొనడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రోమల ప్రవీణ్ కుమార్ , ఎస్సీ సెల్ రూరల్ మండల అధ్యక్షులు నేదురు రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకర్ నాయకులు విష్ణు,రాకేష్ టోర్నీ నిర్వాహకులు రంగు వినోద్,అనిల్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు



**చందుర్తి జనవరి 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజున జయంతి వేడుకలు మరియు జాతీయ యువజన దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గడప రఘుపతిరావు ఈర్ల పెల్లి రాజు పాల్గొని జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఉ ద్యోగం సాధించిన వారికి, వివిధ రంగాల్లో ప్రతిభను ప్రదర్శిస్తున్న వారికి సేవా సమితి తరపున సన్మానం చేశారు, గ్రామం లోని యూత్ సభ్యులకు క్రికెట్ బ్యాట్స్ ను అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు సేవాసమితి సభ్యులు సతీష్ సుధాకర్,శ్రీనివాస్, దివ్యసాగర్ రాజు,గంగాధర్,మధుసూదన్ మధు,గంగాధర్,శ్రీనివాస్,రాజు శంకర్,సాయి కృష్ణ,ముకేష్ ,వెంకటేష్ మరియు సేవాసమితి సభ్యులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

### రాందేవ్ రావ్ ఆస్పత్రి సిబ్బందికి సంక్రాంతి పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు పంపిణీ చేసిన

## మెడికల్ డాక్టర్ కమలాకర్ వారి శ్రీమతి లక్ష్మి కమలాకర్



**కూకట్పల్లి, జనవరి12,(మన వార్త ప్రతినిధి)**రాందేవ్ రావ్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ మరియు వారి శ్రీమతి లక్ష్మీ కమలాకర్ , వారి తల్లిదండ్రులైన కీర్తిశేషులు కె. కృష్ణారావు , మరియు కె. కమల జ్ఞాపకార్థం ఆసుపత్రిలో 350 మంది ఓ పి డి సిబ్బంది కి, ఆయమ్మలకు, సెక్యూరిటీ సిబ్బందికి, మరియు ఆసుపత్రి లోని మిగిలిన సిబ్బందికి ఈ సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన వస్త్రాలను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ గారు మాట్లాడుతూ ఆసుపత్రి ఉన్నతి కోసం కృషి చేస్తున్న ఈ సిబ్బంది మా కుటుంబ సభ్యులతో సమానం అని, సంక్రాంతి పండుగ సందర్భంగా కీర్తిశేషులు అయిన మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారికి నూతన వస్త్రాలను బహుకరించడం తమకు చాలా ఆనందాన్ని కలుగ చేస్తుందని తెలిపారు. శ్రీమతి లక్ష్మీ కమలాకర్ మాట్లాడుతూ ఈ సంక్రాంతి పర్వదినాన్ని మా కుటుంబంలో ఒక భాగమైనటువంటి రాందేవ్ రావ్ హాస్పటల్ సిబ్బందితో కలిసి జరుపుకోవటం ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించినటువంటి హాస్పటల్ సీఈవో డాక్టర్. యోబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హాస్పిటల్ యాజమాన్యమైన శ్రీ విక్రమ్ దేవ్ రావు , శ్రీ మీరా రావు , శ్రీ అపర్ణ రావు, శ్రీ ప్రశాంత్ రెడ్డి , హాస్పిటల్ సిబ్బందికి మరియు మీడియా మిత్రులకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాందేవరావ్ హాస్పటల్ అడ్మిన్ మేనేజర్స్ అందరూ కూడా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది అందరూ తమని కుటుంబ సభ్యులుగా భావించే ఇలాంటి యాజమాన్యంతో పనిచేయడం చాలా ఆనందంగా ఉందని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## మొగిలిగిద్దకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక..



**-జనవరి 31న ప్రభుత్వ పాఠశాలకు వస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ...**

**-ఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్న ప్రొఫెసర్ హరగోపాల్...**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామ ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శిస్తున్నారని ప్రొఫెసర్ హరగోపాల్ తదితర గ్రామస్తులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మొగలిగిద్ద గ్రామానికి చెందిన ప్రొఫెసర్ హరగోపాల్ తో పాటు డాక్టర్ రవీందర్ రెడ్డి, దయాసాగర్ తదితర గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మొగిలిగిద్ద గ్రామం పాఠశాలను ప్రారంభించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఉత్సవాలను ప్రారంభించడానికి స్థానికులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ తన పర్యటనకు కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. అదేవిధంగా స్కిల్ సెంటర్ లాంటివి మంజూరు చేస్తానని సంబంధిత రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో ముఖ్యమంత్రి మాట్లాడినట్లు తెలిపారు. అదేవిధంగా తన పర్యటనకు కావలసిన ఏర్పాట్లు అన్ని చూసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వారు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంతో మొగిలిగిద్ద గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్ తో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ రెడ్డి మల్లికార్జున అప్ప చార్టెడ్ అకౌంటెంట్ దయాసాగర్ అమృత్ సాగర్ భవాని శంకర్ రాకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి సంబరాలను జరుపుకోవాలి




**-ఇంట్లోని చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు వహించాలి...**

**-మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం**

**-అత్యవసర సమయాల్లో డయల్ 100కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించండి**

**వేములవాడ పరిధిలోని ప్రజలకు పట్టణ సిఐ వీర ప్రసాద్ సూచన.....**

**వేములవాడ జనవరి 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ పండగను జరుపుకోవాలన్నదే పోలీస్ శాఖ ముఖ్య ఉ ద్దేశ్యమంటూ వ్యాఖ్యలు వేములవాడ పట్టణ పరిధిలోని ప్రజలందరూ పూర్తి భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని పట్టణ సి ఐ. వీర ప్రసాద్ సూచించారు. ఈ మేరకు ఆదివారం రోజున ఒక ప్రకటన విడుదల చేశారు. పండగ నేపథ్యంలో విద్యాసంస్థలకు వరుస సెలవులు ఇచ్చిన నేపథ్యంలో ఇంట్లోని చిన్నారులపై, పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా పిల్లలు ఎక్కడికి వెళ్లరాదని, ముఖ్యంగా చాలా ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, చెరువులు, బావులు, ఇతరత్రా జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్న తరుణంలో అటువైపు ఎవరు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. అట్లాగే తల్లిదండ్రులు మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వవద్దని, ఎవరైనా అలా చేస్తే తల్లిదండ్రులతో పాటు వాహన యాజమానులపై సైతం చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. పండగానే కదా అని ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పండగ ముగిసే వరకు ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. పండగ పూట వేరే గ్రామాలకు, పట్టణాలకు వెళ్ళే వారు దొంగతనాలను నివారించడంలో భాగంగా ఇంటికి పకడ్బందీగా తాళాలు వేసి వెళ్ళాలని, వీలైతే సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని అన్నారు. ముఖ్యంగా సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి ప్రమాదకర సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే డయల్ 100కి ఫోన్ చేయాలని లేదంటే సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకొని ప్రజలందరూ బాగుండాలన్నదే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశ్యమంటూ వేములవాడ పట్టణ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం




**గజ్వేల్ జనవరి 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బంగ్లావెంకటపూర్ గ్రామానికి చెందిన దాసర్ల నాగమణి భర్త నర్సింలు కు ముగ్గురు కుమారులు 3వ తరగతి, 1వ తరగతి మరియు అంగన్వాడీ స్కూల్ వెళ్లే పిల్లలు కలరు. భర్త మానసిక స్థితి సరిగా లేక తల్లి దండ్రులతో కలిసి రోజూ వారి పనిచేసుకుంటూ కుంటుంబ పోషణ చేస్తున్నది.. మూడు నెలల క్రితం దాసర్ల నాగమణి తండ్రి చనిపోగా. కుటుంబ పోషణ చాలా కష్టంగా మారడం తో నాగమణి కూడా కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించింది.. ఇంతలో ఆరోగ్యం క్షీణించి 3 రోజుల క్రితం నాగమణి చనిపోయింది.. వారి నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసా గా సహాయం చేయవలెనని చెలిమి ఫౌండేషన్ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి ఫౌండేషన్ దృష్టికి తెలుపగా స్పందించిన వెంటనే చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3500/- నిత్యావసర సరుకులు మరియు 11500/-నగదును మొత్తంగా 15000 విలువ అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలిపల్లి కిరణ్ కుమార్, కోశాధికారి దొంతుల ఆనంద్,ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్, ఉడేం శ్రీనివాస్ రెడ్డి,టెంట్ నర్సింలు,పెదూరి శ్రీనివాస్, ఇబ్రహీం , యాట ఆంజనేయులు, మంగళంపల్లి సత్యనారాయణ, బంగ్లా వెంకటాపూర్ గ్రామస్తులు రవీందర్ గౌడ్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గేమ్ చేంజర్ సినిమాలో నటుడు వారాల దేవయ్యకు సన్మానం...



**వేములవాడ జనవరి 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు వేములవాడ కళాకారుల ప్రధాన కార్యాలయంలో ప్రతిష్టాత్మక గేమ్ చేంజర్ సినిమాలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా మరియు దర్శకుడు శంకర్ ఆధ్వర్యంలో గేమ్ చేంజెర్ సినిమాలో నటించిన మన వేములవాడ కళా కారుడు జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య గేమ్ చేంజర్ సినిమాలో నటించినందుకు గాను వారికి వేములవాడ జిల్లా కళాకారుల ప్రధాన కార్యాలయంలోఘన సన్మానం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ శ్రీ ఎల్లా పోశెట్టి అధ్యక్షత వహించగా వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ బింగి మహేష్ ముఖ్యఅతిథిగా మరియు. ఉత్తర తెలంగాణ కన్వీనర్ బొడ్డు రాములు. జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు చామనపల్లి శ్రీనివాస్ . ఆధ్వర్యంలో వారాల దేవయ్యను ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో మహాభారత కళాకారుల సంఘం అధ్యక్షులు నాయిని సత్యనారాయణ. బోయిన్పల్లి మండల అధ్యక్షులు మొగిలి లక్ష్మీరాజం. చందుర్తి మండల కన్వీనర్ బుర్రి శంకరయ్య దొంగరి లక్ష్మీరాజం ఉపాధ్యక్షులు ఆడెపు చెందు నృత్య కళానికేతన అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ జిల్లా సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజేశం రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడు దర్శనాల శంకరయ్య. కోనమ్మ నాగరాజు.సభా అధ్యక్షులు కళాతపస్వి ఎలా పోశెట్టి మాట్లాడుతూ నా ఆత్మీయుడు సోదర సమానులు వారాల దేవయ్య సినిమాలో నటించడం నాకు గర్వకారణం కళాకారులందరూ కూడా ఇలాగే ఎదగడానికి ప్రయత్నం చేసి మన సంస్థకు మంచి పేరు తేవాలని కోరారు. నాకు సహకరిస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు వారాల దేవయ్య తెలియజేశారు.కార్యక్రమంలో వరాల దేవయ్య ని ఘనంగా సన్మానించినందుకు మానువాడ లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు.

## దివంగత ఇందిరా గాంధీ కుటుంబ త్యాగాలు వెలకట్టలేనివి



**-ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు...**

**గజ్వేల్ జనవరి 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)**దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత ప్రధాన మంత్రి పదవి అందివచ్చినప్పటికీ తృణప్రాయంగా వదిలిన సోనియాగాంధీ ఆదర్శ నీయులని కొనియాడారు. ప్రాణప్రదంగా చూసుకున్న ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలను పోగొట్టుకున్నప్పటికీ దేశం కోసం ఆమె అందించిన సేవలు ఎప్పుడు గుర్తుండిపోతాయని, యూపీఏ చైర్ పర్సన్ కష్టకాలంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో ఆమె అందించిన సలహాలను గుర్తు చేశారు. భవిష్యత్తులో దేశానికి కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అవసరం ఎంతో ఉందని, ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీని ఇక్కడి ప్రజలు ఎన్నడూ గుర్తుంచుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వహీద్, అజ్గర్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, నంగునూరి సత్యనారాయణ, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, రాజు గౌడ్, నందకిషోర్, పాల్గొన్నారు.


## అభివృద్ధి పట్టణాలకే పరిమితమ



**-విలీనమైన అయ్యోర్పల్లిగ్రామానికి వర్తించదా......**

**వేములవాడ జనవరి 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో విలీనమైన అయ్యర్ పల్లి గ్రామానికి వెళ్లే రహదారి ఏదైతే ఉందో పూర్తి అధ్వానంగా తయారైంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ మున్సిపల్ లో విలీనమైన అయ్యోర్పల్లి గ్రామానికి వెళ్లే రహదారి వల్ల ఇక్కడున్న రైతాంగం, సామాన్య ద్విచక్ర వాహనదారులు ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతం గ్రామాలు అయినటువంటి దేశాయ్ పల్లి, రత్నంపేట, రామన్నపేట నుంచి రైతాంగం ప్రతిరోజు వేములవాడకు వస్తున్న తరుణంలో వారు పండించిన పంటలను ఇక్కడికి తీసుకువచ్చుడానికి ఈ రోడ్డు దుస్థితి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ నుంచి అయ్యోర్ పల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టి సెంట్రింగ్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి సుందరి కరినిగా మార్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. అభివృద్ధి కేవలం వేములవాడ పట్టణానికి పరిమితం కాకుండా విలీనమైన గ్రామాల రోడ్ల అభివృద్ధి కూడా దృష్టి పెట్టాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యంగా వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ రోడ్ల మీద దృష్టి పెట్టి బాగు చేయాలని జిల్లా సిపిఎం పార్టీ పక్షాన, రైతాంగం పక్షాన, ద్విచక్ర వాహనదారుల పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, అయ్యర్ పల్లి గ్రామస్తులు లింగంపల్లి భీమ్ రావు, పకిడే రాజు, డాన్ శీను, వంగల మల్లేశం, ఉల్లెందుల రాజేందర్, లింగంపల్లి శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధి కి తోడ్పాటు అందిస్తా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. జనవరి 12. మన వార్త ప్రతినిధి** :విద్యాభివృద్ధి కి తోడ్పాటు అందిస్తా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మున్నారు కాపు ఉద్యోగుల మరియు విశ్రాంత ఉద్యోగుల సంఘం మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో, పాల్కొండ లోని అనంత మారుతి ఫంక్షన్ హాలు లో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, క్రీడాకారులకు అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు క్రీడాకారులకు అవార్డులు అందజేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ, విద్యార్థులను మరియు క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు, విద్యార్థులకు, క్రీడాకారులకు శుభాకాంక్షలు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. పిల్లలు చదువు తోపాటు ఏదైనా నైపుణ్యం లో శిక్షణ పొందాలని ఆయన సూచించారు . విద్యా నిధి కి దుంకుడు శ్రీనివాస్ ఒక రోజు జీతం 4141 రూపాయల చెక్కు ను ఎమ్మెల్యే కి. అందజేశారు, మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 25 లక్షల రూపాయలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుంకుడు శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసిబి వైస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య, ఏర్పుల నాగరాజు, కె.పురుషోత్తం రెడ్డి, పాకాల వెంకటయ్య, హన్మంతు రెడ్డి, దుంకుడు శ్రీనివాస్, బుక్క స్వామి, సత్యనారాయణ, కోరమోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పరిసర ప్రాంతాలలో అధ్వాన్నంగా ఉన్న రోడ్లను మహాశివరాత్రి జాతరకు బాగుచేయాలి



**వేములవాడ జనవరి 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రం గల వేములవాడలో త్వరలో జరుగనున్న మహాశివరాత్రి జాతరకు తెలంగాణ రాష్ట్రము నుండే కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి కూడ లక్షలాది మంది భక్తులు రాజన్న దర్శనం కొరకు విచ్చేయుదురు.రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలలో ఉన్న రోడ్లు చాల అధ్వాన్నంగా ఉండెను.రొడ్లతో పాటుగా మురికి కాలువలు సరిగా లేకుండెను.శానిటేషన్ కూడా చాల ఇబ్బందికరంగా ఉండెను.కనుక త్వరలో జరుగనున్న మహాశివరాత్రి జాతర వరకు రాజన్న ఆలయం పరిసరాల ప్రాంతంలో చెడిపోయిన రోడ్లను,మురికి కాలువలను , శానిటేషన్ ను మెరుగు పరచాలని గౌరవ ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు వేములవాడ తో పాటుగా జిల్లా కలెక్టర్ ని కోరుచున్నాను.అలాగే మహాశివరాత్రి జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులలో, వేలాది మంది భక్తులు రాజన్న అనుబంధ ఆలయాలు అయిన భీమేశ్వరాలయం, బద్ది పోచమ్మ ఆలయం, కేదారేశ్వర స్వామీ వారి ఆలయం మరియు నగరేశ్వర స్వామీ వారి ఆలయంతో పాటుగా నాంపల్లి లక్ష్మి నరసింహ స్వామీ వారి ఆలయాలతో పాటు తదితర అనుబంధ ఆలయాలను రిపేర్లు చేసి ,మెరుగు పరచాలని కోరుచున్నాను.మహాశివరాత్రి జాతరకు పూర్తి స్థాయిలో ధర్మకర్తల మండలి వేయాలని ,వీలుకానిచో 6 మాసాలకు తగ్గకుండా రెనోవేశన్ కమిటీని నియమించాలని గౌరవ శాసన సభ్యులు ని,జిల్లా కలెక్టర్ ని కోరుచున్నాను.కనీసం మహాశివరాత్రి జాతరకు వేసే రెనోవేశన్ కమిటీ కాల పరిధి 6 మాసాలకు తగ్గకుండా నియమిస్తే,కొంత వరకు మహాశివరాత్రి జాతరకు భక్తుల కొరకు చేయు ఏర్పాట్లలో భాగస్వాములు కాగలుగుతారు.అంతే కాకుండా మహాశివరాత్రి జాతర అనంతరం జరిగే శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి కళ్యాణం మరియు శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణం తదితర పండుగలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఏర్పాట్లు చేయుటలో రెనోవేశన్ కమీటి వారి వంతు కృషి చేసే అవకాశం ఉంటుంధన్న అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నాను.ప్రతి సంవత్సరం మొక్కుబడిగా వారం రోజుల కొరకు రెనవేశన్ కమిటీ వేస్తున్నారు.రెనేవేశన్ కమిటీ వచ్చేవరకే అధికారులు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. రెనేవేషన్ కమిటీ మొక్కుబడిగా వేసినట్లు అగుచుండెను..మొక్కుబడిగా కాకుండా ముందుగానే కమిటీ వేయాలని, 6 మాసాలకు తగ్గకుండా కమిటీ కి కాల పరిమితి ఉండాలని గౌరవ ఎమ్మెల్యే ని, జిల్లా కలెక్టర్ ని కోరుచున్నాను.

## యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు లావుడ్యా సత్యనారాయణ నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 12, (మన వార్త ప్రతినిధి )**

పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సమస్యలు పక్కనబెట్టి ప్రజ వ్యతిరేక కార్యక్రమలు చేస్తూంది ప్రజలకు ఇళ్లు కట్టించకుండా హైడ్రా పేరు చెప్పి పేదల ఇళ్లు కూల్చుడం లగచర్ల గిరిజన రైతుల భూములను లాకోవడం రైతులకు 15 వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకుండా విద్యార్థులపై కేసులు పెడుతూ అన్ని వర్గాల ప్రజలకు రైతులకు, మహిళలకు ,వ్యవసాయ కార్మికులకు, యువజన ,విద్యార్థులకు, అటో డ్రైవర్లుకు , అంగన్వాడి లకు, ఆశా వర్కర్లకు, గ్రామ పంచాయతీ వర్కర్లకు , మిడ్ డే మీల్స్ వర్కర్లకు, అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను చెయ్యకుండాఅనే సమస్య ప్రశ్నిస్తున్నారు అని కెటిఆర్ పై అక్రమ కేసు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలపై దాడులు పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు చేసి ప్రజల దృష్టిని పక్క దారి పట్టించటకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక కేసులు దౌర్జన్యాలు చేస్తున్నారు ఏన్ని కేసులు పెట్టిన ఏన్ని దౌర్జన్యాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బయపడరు మీరు ఇచ్చిన,6 గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాప్రదర్శన సన్నాహక ప్రదర్శనకు ఈనెల 19న జిల్లాకు మంద కృష్ణ మాదిగ రాక



**హనుమకొండ జిల్లా (మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్)** జనవరి 12: ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరుగు 1000 గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ఈ నెల 19న హనుమకొండ జిల్లా కేంద్రంలో జరుగు సన్నాహక ప్రదర్శనకు మంద కృష్ణ మాదిగ గారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని అంబేద్కర్ సెంటర్ కు రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఈరోజు సాయంత్రం లస్కర్ సింగారంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన డప్పుల ప్రదర్శనకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎస్సీల వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మాదిగలను మోసం చేస్తున్నందుకు నిరసనగా మాదిగల ఆవేదన ఆగ్రహం అంటే ఏంటో చూపించడానికి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వెయ్యి గొంతుల లక్ష డప్పుల మహా ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సీల వర్గీకరణ ఆలోపు చేస్తే ప్రభుత్వానికి అనుకూలంగా మాదిగలు సంతోషంగా డప్పు కొడతారని వర్గీకరణ చేయకుండా ఇంకా మాదిగలను మోసం చేస్తే ప్రభుత్వానికి చావు డప్పు కొట్టి మాదిగల ఆగ్రహం చూపిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే సమాజంలోని కవులు కళాకారులు మేధావులు పార్టీలు కుల సంఘాలు ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ హైదరాబాదులో జరుగు 1000 గొంతులు లక్షల డప్పుల ప్రదర్శనకు సంఘీభావంగా తమ మద్దతు తెలిపారని మాదిగలకు అండగా ఉంటామని వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి మాదిగల పక్షాన నిలబడడానికి సమస్త సమాజం సిద్ధమైందని గుర్తు చేశారు. ఈనెల 19న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జిల్లా కేంద్రంలో జరుగు డప్పుల ప్రదర్శనకు విచ్చేస్తున్న సందర్భంలో ప్రతి ఒక్క గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పును చంకనేసుకుని అంబేద్కర్ కూడాలకి రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో .మాజీ కార్పొరేటర్యాగంటి ప్రకాష్ మాదిగ , మండల అధ్యక్షులు బొక్క రాజేష్ మాదిగ , డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు ఆలువాల ఎల్లేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి సిలువేరు భిక్షపతి మాదిగ,ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర రాము మాదిగ ,మట్టెడ అనిల్ మాదిగ మరియు డప్పు కళాకారుల బృందం నాయకులు కుల పెద్దలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగురుతుంది



**జనవరి 12 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణ బిజెపి కార్యాలయంలో ఎన్నికైనటువంటి జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద కల్వకుర్తి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ లను మాజీ జాతీయ బిసి కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి ఘనంగా సన్మానించారుఈసందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ ఈరాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మీద ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా పడే అవకాశం లేదు కాబట్టి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రతి వార్డులో ప్రతి ఊరిలో బిజెపి జెండా ఎగురుతుందని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకూరల రవిగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి, గుండూరు సర్పంచ్ కిష్టారెడ్డి,గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి,కిరణ్ రెడ్డి, శివకుమార్, మండల పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద అందరికీ ఆదర్శప్రాయుడు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

**గజ్వేల్ జనవరి 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)**స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చెర్మన్ జకీయుద్దీన్, మరియు యువజన ప్రతినిధులతో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఈ పర్వదినాన్ని భారతీయులు ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారని సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.వివిధ రంగాలలో ప్రతిభ చూపి ముందుకు సాగుతున్న యువ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఉపన్యాస మరియు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారలకు బహుమతులు అందచేశారు .ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, డాక్టర్ నరేష్ బాబు, వివిధ సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు యువజన ప్రతినిధులు బాలకృష్ణ, శ్రీధర్ గౌడ్, నర్సింలు, సురేష్, నాగరాజు గౌడ్ మనోహర్, శ్రీనివాస్,ప్రశాంత్,నరేష్,రాజు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..




**ఇల్లంతకుంట జనవరి: 12 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి 2001 – 2002 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇల్లంతకుంట మండల కేంద్రంలో వైశ్య భవన్ లో జరుపుకోవడం జరిగింది. 23 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరికి ఒకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈ రోజున వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాటి ఉపాధ్యాయులు చిట్టీ ఆనంద రెడ్డి,మాజీద్,మంజుల,శ్రీనివాస్ రెడ్డి,మహేందర్ రావు,రామయ్య,ప్రేమ్ సాగర్,శ్రీనివాస్, సార్లకు విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. దాదాపు 23 ఏళ్ల తర్వాత అందరు కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.

## గొర్రెపాటి మాధవరావు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని





**జమ్మికుంట,జనవరి 12( మన వార్త ప్రతినిధి):** మానవ హక్కుల మాధవరావు కి మానవ హక్కుల వేదిక,పలు సంఘాలు నివాళులు అర్పించారు. గత నెల 28 న మానవ హక్కులనేత గొర్రెపాటి మాధవరావు మృతి చెందగా మాధవరావు కు మానవ హక్కుల వేదిక మరియు వివిధ ప్రజా సంఘాలు జమ్మికుంట లో సంస్మాణ సభ నిర్వహించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మనవ హక్కుల వేదిక వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సామాన్య ప్రజలను ప్రేమించి, సామాజిక మార్పు కోసం ఆరాటపడి, హక్కుల రంగంలో తుది శ్వాస వరకు పని చేసిన గొర్రెపాటి మాధవరావు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మాధవరావు 40 సంవత్సరాలుగా హక్కుల రంగంలో పనిచేస్తూ, మానవ హక్కుల వేదిక లో 2017 నుండి 2022 వరకు రెండు పర్యాయాలు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారని చెప్పారు. హక్కుల సాంస్కృతిని సమాజంలో పెంచడమే కాకుండా, అనేక పుస్తకాలను రచించారు. తత్వశాస్త్రం పైన, హక్కుల అమలు పైన, రాజ్యాంగం పైన అనేక రచనలు చేశారు. చైనా ప్రజల సాహిత్యాన్ని ఇంగ్లీష్ నుండి అనువాదం చేసి తెలుగులోకి తెచ్చారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన మూడు ఎన్కౌంటర్లలో పోలీసులపై కేసులు వేయించి పోలీసుల చేత బాధితులకు ఆర్థిక పరిహారం ఇప్పించారు. పెద్దపెల్లి జిల్లా బొంపల్లిలో దళిత కుటుంబంపై పోలీసుల అత్యాచారానికి స్పందనగా కేసులు నడిపి, ఇద్దరు ఎస్సైలను సస్పెండ్ చేయించారని చెప్పారు. విద్యార్థి దశలోనే సామాజిక కార్యాచరణలోకి వచ్చిన మాధవ రావు 67 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచే వరకు ప్రజలతోనే ఉన్నారు. మాధవ రావు స్ఫూర్తి హక్కుల రంగంలో సామాజిక, రాజకీయ రంగంలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ సంస్మరణ సభకు కరీంనగర్ జిల్లా మానవ హక్కుల వేదిక శాఖ అధ్యక్షులు వి సుధాకర్ రెడ్డి, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి పందిళ్ళ రంజిత్ కుమార్, తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం, మోహన్, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, మొగిలయ్య , భారత్ బచావో నాయకులు సదానందం, కవి అవినాష్, డిటిహెచ్ నాయకులు నరహరి, కిషోర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు



**ఇల్లంతకుంట జనవరి: 12 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు సేవా సమితి అధ్యక్షులు మామిడి పర్శరాం ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సభ్యులు మాట్లాడుతూ స్వామి వివేకానంద చూపిన ఆదర్శ ధర్మ విధానాలు,ఆదర్శ భావాలతో సన్మార్గంలో మార్గంలో యువత ప్రయాణించాలని,దేశభక్తి,దైవభక్తి అలవర్చుకోవాలని ప్రపంచానికి సోదర భావాన్ని చూపించి హిందుత్వం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దేశభక్తి కలిగిన హైందవ సన్యాసి స్వామి వివేకానంద అని,యువత వజ్రతుల్య సంకల్పంతో ఉక్కు నరాలతో ఇనుప కండరాలతో అత్యంత శక్తివంతమైన సమాజాన్ని నిర్మించాలని,యువత మత్తు పదార్థాలకు,ఇతర దురలవాట్లకు దూరంగా ఉండాలని ప్రపంచాన్ని ఏకం చేయగల శక్తివంతమైన యువత భారతదేశంలోనే ఉందని ప్రపంచంలో అంతటికి భారతదేశం ఒక పూజ గది వంటిదని మన భారతమాతని ప్రతి ఒక్కరు తల్లిగా భావించాలని స్వామి వివేకానంద సూచించారు అని పలువురు వక్తులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగన్ మోహన్ రావు,నార్ల రామకిషన్,ఒగ్గు నర్సయ్య,కూనుబోయిన బాలరాజు,బత్తిని అంజన్న,తాటిపల్లి మహేష్,మామిడి రాజు,ఏగుర్ల శ్రీనివాస్,కాసుపాక కిషన్,బొల్లం ధనంజయ్,భూమల్ల అనిల్,శ్రీను,సంతోష్,వినయ్,కార్తీక్, శ్రీధర్,వంశీ,వివిధ పార్టీ నాయకులు,అధికారులు,గ్రామస్తులు మండల ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పి డి.జానకి, ఐపిఎస్




**మహబూబ్ నగర్. జనవరి 12. మన వార్త ప్రతినిధి:** వివాదాలకు, గొడవలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో ఉత్సవాలు జరుపుకోవాలి అని కోరారు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు, మహిళలను గౌరవించాలి, ఉత్సవాల నిర్వహణలో, సంప్రదాయ పండుగల ఏర్పాట్లలో యువత ఆదర్శంగా ఉండాలి అని అన్నారు. సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి, అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపు ఏమార్చి మహిళా మెడలో నుండి అభరనాలు దొంగలించే అవకాశం ఉన్నది కావున మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. అనుమానితులు ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అని కోరారు. దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలి, పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, తాళం వెంట తీసుకెళ్లాలి, విలువైన వస్తువులు అభరానాలు నగదు భద్రపరచుకోవాలి అని కోరారు. సీసీటీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసందానం చేసుకోవాలని కోరారు.

# డిగ్రీ కాలేజీలో స్వామి వివేకనంద జయంతి వేడుకలు



**గంభీరావుపేట జనవరి 12 మన వార్త( ప్రతినిధి )** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాక ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ . నిరంతరం వెలిగే సూర్యుడిని చూసి చీకటి భయపడుతుంది. అలాగే నిరంతరం శ్రమించే వాడికి ఓటమి భయపడుతుంది . అంటూ యావత్ యువ లోకానికి స్ఫూర్తి నింపిన గొప్ప మేధావి శ్రీ స్వామి వివేకానంద అని జయంతి అతని జీవితం యువతకు ఆదర్శం కావాలని వారి అడుగుజాడల్లో యువత నడుచుకొవాలని పిలుపునిచ్చారు భారతీయ ఆధ్మాతిక చింతనను ప్రపంచానికి పరిచయం చేసిన స్వామి వివేకానందుని ఔన్నత్యాన్ని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ ఐకు ఏసి కార్డునేటర్ ,డి ఆర్ వై ఆంజనేయులు డబ్ల్యూ ఈసీ కోఆర్డినేటర్ వి వాణి ,టీఎస్ కేసి డాక్టర్స్ ,కార్డునేటర్ శ్రవణ్, డాక్టర్ కేవీ బిక్షమయ్య మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్, శ్రీనివాస్,తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐక్యత తోనే ముదిరాజులకు రాజ్యాధికారం




**గంభీరావుపేట జనవరి 12 మన వార్త( ప్రతినిధి )** రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ముదిరాజులు సత్తా చాటాలి గజ సింగవరం లో ముదిరాజుల చైతన్య సభ ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు ఐక్యతతోనే ముదిరాజులకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు అన్నారు, తేదీ 12 1 2025 ఆదివారం గజ సింగవరం గ్రామంలో ముదిరాజ్ చైతన్య సభ జరిగింది. ఈ సమావేశానికి గజ సింగవరం ముదిరాజ్ సంఘ అధ్యక్షులు రాయలింగు వెంకటి, బోయిని నరసయ్య, జజ్జరి శంకర్ లు సంయుక్తంగా అధ్యక్ష వహించగా మండల శాఖ అధ్యక్షుడు శాస్త్ర బోయిన లక్ష్మణ్ సమన్వయ పరిచారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో ముదిరాజులు ఐక్యతగా ఉండి వార్డు మెంబర్ నుండి మొదలు జడ్పిటిసి వరకు సత్తా చాటాలన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన ముదిరాజు లను బీసీడీ నుంచి బీసీ ఏ మార్చుతామని ఇచ్చిన మాటను అమలు చేయాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు, ముదిరాజ్ సంఘం జిల్లా ఎన్నికలలో గంభీరావుపేట మండలం ఏకతాటిపై కచ్చి అనుకున్న వ్యక్తిని జిల్లా అధ్యక్షులు గా గెలిపించుకున్నారని అదే విధంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా శివంది దేవేందర్ ను జిల్లా కార్యదర్శి పెరిమెల్లి రమేష్ లను ఎన్నుకోవడం హర్షనీయమన్నారు ,ఇద్దరూ జిల్లా పదవులకు ఎన్నుకోవడం పట్ల వారికి పర్శ హన్మాండ్లు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు, గజ సింగవరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా ఉపాధ్యక్షుడు కార్యదర్శిలను శాలువాలు పూలదండ లతో ఘనంగా సన్మానించారు ,ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల శాఖ అధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు , నాయకులు రాయలింగు వెంకటయ్య,బోయిని నర్సయ్య,జజ్జరి శంకర్,క్యాషియర్ తోకల దేవదాసు ,ఉపాధ్యక్షులు ఆనందం ,నాయకులు అరిగె రమేష్ ,నారాయణ ,జజ్జరి రమేష్,శంకర్ ,మహేష్ ,కొమురయ్య ,దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఆవోపా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**వేములవాడ జనవరి 12 (మన వార్త ప్రతినిధిదెబ్బట్టి ప్రవీణ్ )** ఆవోపా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతినీ పురస్కరించుకొని వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి తదనంతరం వివేకానందుని స్మరించుకుంటూ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది . ఇందులో అవొపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్ గౌరవ అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్,కార్యదర్శి అమేటి శ్రీనివాస్ , కోశాధికారి డాక్టర్ మద్ది సత్యనారాయణ , జిల్లా వైశ్య సంఘం అధ్యక్షులు బుస్సా దశరథ%శీ% ,పట్టణ అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త అనిల్,సేవాదళ్ కమిటీ గౌరవ అధ్యక్షులు మాడిశెట్టి కృపాల్ , గజవాడ శ్రీనివాస్,గంప నరేష్,పుల్లురి ప్రశాంత్,ఆర్యవైశ్య సభ్యులు రేనికింది అశోక్, ఉప్పలంచ సత్యనారాయణ , నరాల శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కట్క%శీ% శ్రీనివాస్ , ఎరవల్లి శేఖర్ , డాక్టర్ వెంకటేశం,కట్కూరి సంతోష్,పాల్గొన్నారు.

# భారతీయ యువతర వీరుడు స్వామి వివేకానంద..



**–బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**జమ్మికుంట, జనవరి 12( మన వార్త ప్రతినిధి):** భారతీయ యువతర వీరుడు , ఆధునిక భారత జాతీయవాదానికి పితామహుడు ,భారతదేశ ఔన్నత్యాన్ని ప్రంపంచమంతా చాటి చెప్పిన మహనీయుడు వివేకానందస్వామి అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కొనియాడారు. బిజెపి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున వివేకానంద స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 12న స్వామి వివేకానంద పుట్టినరోజు సందర్భంగా భారతీయులు ప్రతి ఏడాది జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడన్నారు. ముఖ్యంగా 1893లో చికాగోలో జరిగిన సర్వమంత సమ్మేళన సభలో స్వామి వివేకానంద చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూస్తాయన్నారు. స్వామి వివేకానంద ప్రసంగం పాశ్చాత్య ప్రపంచానికి హిందూ తత్వశాస్త్రాన్ని పరిచయం చేసిందన్నారు. తన పుస్తకాలలో ప్రాపంచిక సుఖాలు,అనుబంధాల నుండి మోక్షాన్ని పొందటానికి నాలుగు మార్గాలను వివరించారని, అవేరాజయోగం, కర్మయోగం, జ్ఞానయోగం, భక్తియోగమన్నారు. వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ అధ్యక్షులు జీడిమల్లేష్, మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ,జిల్లా కౌన్సిల్ మెంబర్ దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి,కంకణాల రామారెడ్డి, రాజేష్ ఠాకూర్, కైలాష్ కోటి గణేష్,ఇటుకల స్వరూప, మోతే స్వామి, గండికోట సమ్మన్న,గిరవేణి విజేందర్, మోడ%శీ% రాజు, రాకేష్ ఠాగూర్, బల్సుకురి రాజేష్, కొమ్ము అశోక్, కొండ్లె నగేష్, గర్రెపల్లి నిరూప రాణి, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, శనిగరపు రవి, శ్రీవర్తి ప్రవీణ్, దేవులపల్లి నవీన్, పసునూటి శివ, గట్టు రాకేష్, శ్రీవర్తి అఖిల్, యంసాని సమ్మయ్య,కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, గుర్రపు పరుశురామ్ జోర్కా శ్రీనివాస్,పుల్లూరీ ప్రశాంత్, సిరియాల విజయ్,వెల్డి ఉదయ్,మోతే అర్జున్, పెంటూ,అరవింద్, మురికి మహేష్, ఆకుల పోశయ్య, సిరియాల విజయ్ కుమార్,బొజ్జ శరత్, మీరు పూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు..



**జమ్మికుంట, జనవరి 12( మన వార్త ప్రతినిధి):** ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు వై నాడు పార్లమెంటు లోకసభ మెంబర్ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి పంపిణీ చేసి వేడుకకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టి, వారి నానమ్మ (ఇందిరా గాంధీ )లాగా దేశానికి సేవ చేయాలని మరియు వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొనగంటి రవీందర్, ఎర్రం సతీష్ రెడ్డి, మొహమ్మద్ సజ్జు,ఐత రమేష్, బుర్ర కుమార్ గౌడ్,దొంగల భాస్కర్, తోట స్వప్న, పిడుగు భాగ్య, పొనగంటి విష్ణువర్ధన్, గుల్లి జపాన్య, పనికిల శ్రీకాంత్, కొలుగూరి శ్రీనివాస్, పొనగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం శిబిరం నిర్వహించిన పద్మశాలి యువజన సంఘం

**జహీరాబాద్, జనవరి 12 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణం పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వివేకానంద యువజన సంఘం, పద్మశాలి యువజన సంఘం నాయకులు, తదితరులు నిర్వహించారు.

## కప్ప భాస్కర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**గజ్వేల్ జనవరి 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు క్యాసారం లో కాంగ్రెస్ యువనేత కప్ప భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసిన పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాసారం గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు తిలకించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని, ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన కప్ప భాస్కర్ కు అభినందనలు తెలిపారు. ముగ్గుల పోటీలో భాగంగా మొదటి బహుమతి కప్ప అనూష, రెండవ బహుమతి పంజాల కీర్తన, మూడవ బహుమతి పంజాల మమత లకు బహుమతులు అందజేయడం చాలా సంతోషం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహన్నగారి రాజు, మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, రాజశేఖర్ రెడ్డి, సమీర్, కృపానందం, ప్రేమ్ కుమార్, సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, కరుణాకర్, అభిషేక్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, ధార అశోక్, కొండల్ రెడ్డి, మల్లేష్ గౌడ్, కొండల్ గౌడ్, చంద్రశేఖర్, దండు స్వామి, కప్ప మహేష్, చాకలి మహేష్, సుధాకర్ రెడ్డి,క ప్ప యాదగిరి, కప్ప శంకర్, ఆంజనేయులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు హొతదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ ప్లేయర్స్ కి టీషర్ట్స్ అందజేత



**-జనవరి12బీ హన్మకొండ జిల్లాబీ నడికుడ మండలంబీ...**


**(మన వార్త ప్రతినిధి రమేష్)** హానుమకొండ జిల్లా భీమదేవరపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగినటువంటి 24వ సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ సెలక్షన్ కు పరకాల నుండి జోనల్ టీం వెళ్లడం జరిగింది. సెల్లక్షన్ కబడ్డీ టీంకి చర్లపల్లి మాజీ ఎంపిటిసి నందికొండ కోదండరాంరెడ్డి గారి తల్లిదండ్రులు స్వర్గీయ నందికొండ సుగుణ-మల్లారెడ్డి జ్ఞాపకార్థం పరకాల జోన్ కబడ్డీ ప్లేయర్స్ కి టీ షర్ట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికుడ మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈర్ల చిన్ని మరియు మండల అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ముస్తఫానగర్ లో ఘనంగా ఉర్సు ఉత్సవాలు



**గంభీరావుపేట ,జనవరి 12 మన వార్త ప్రతినిధి** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలోని హజరత్ మీరా శేఖాద్రి దర్గా ఉర్స్ ఉత్సవాలు పూజారి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా జరిగాయి స్థానికులతో పాటు వివిధ జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి



**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్...**

**జమ్మికుంట, జనవరి 13( మన వార్త ప్రతినిధి ):**పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పెరుగు అశోక అధ్యక్షతన గ్రామపంచాయతీ యూనియన్ మండల కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పండుగ పూట కూడా గ్రామపంచాయతీలో వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని, మండల అధికారులకు కార్మికులతో పనులు చేయించుకునే దానిమీద ఉన్న శ్రద్ధ కార్మికుల వేతనాలు చెల్లించడంలో మాత్రం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు. ఒకపక్క పంచాయతి రాజ్ శాఖలో, వందల కోట్ల నిధులు ములుగుతున్నప్పటికీ, కొన్ని గ్రామపంచాయతీలో మాత్రం రెండు నెలల నుండి ఆరు నెలల వరకు జీతాలు పెండింగ్లో పెడుతున్నారని, సంక్రాంతి పండుగ పూట కూడా పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వాన్ని విమర్శించారు.ప్రభుత్వం జనవరి ఒకటో తేదీనే పంచాయతీ కార్మికులకు నేరుగా జీతాలు వారి అకౌంట్లో పడతాయని చెప్పి, ఆచరణలో మాత్రం అమలు కావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులకు పర్మనెంట్ చేసేంతవరకు, కనీస వేతన 26,000 ఇచ్చే అంతవరకు, మల్టీ పర్పస్ జీవోను రద్దుచేసి కేటగిర్ల వారిగా పనులు చేపించే వరకు, ప్రమాదవశాస్తూ మరణించిన కార్మికుల కుటుంబాన్ని పది లక్షలు అందించాలని, తదితర డిమాండ్లు పరిష్కారం చేసేవరకు దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, మ్యాకమల్ల రాము, కుమార్, సారయ్య, కే ఆదిరెడ్డి, సంపత్, భద్రయ్య, రమేష్, రవి, సతీష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు బోగి, సంక్రాంతి శుభాకాంక్షలు



**-ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ, ఎస్...**

ములుగు జనవరి 12 మనవార్త జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తెలిపారు.ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని,రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు.ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకాంక్షించారు.

## కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్ ను సన్మానించిన 11 వ వార్డు విద్యా నగర్ కాలని వాసులు



**జనవరి 12 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి మున్సిపాలిటీని గత 5 సంవత్సరంలలో జరిగిన అభివృద్ధి మరి ఎన్నడూ జగలేదు, మరి ముఖ్యంగా 11వ వార్డు లోని మురికి కాలువలు చాలా అస్తవ్యస్తంగా ఉండేవి, వాటిని గమనించి మాకు కాలని వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ కొత్త సీసీ డ్రైనేజీలను కట్టించి వాటికి శాశ్వత పరిష్కారం చూపించి, అదేవిధంగా పందుల, మరియు కుక్కల బెడద లేకుండా చేసారు, మరియు కాలని రోడ్లు వర్షం పడితే చిన్నపాటి చెరువులను తలపించేలా ఉండేవి దానిని గమనించిన కౌన్సిలర్ గారు చైర్మన్ సత్యం గారి సహకారంతో గత ప్రభుత్వ హయాంలో కాలని రోడ్లను ఎంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు, అలాగే ఎ పండుగ వచ్చిన కుల, మత బేదం లేకుండా కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డి గారు అన్ని ఏర్పాట్లు చేసేవారు, దాని వలన కాలని లోని యువతి, యువకులు, మహిళలు, పురుషులు,వృద్ధులు మరియు పిల్లలు చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేవారు, మేము కాలనీవాసులు ఎ సమస్య అయినను మీ దృష్టికి తెచ్చిన వెంటనే త్వరితగతిన పూర్తి చేయించారు. కావున మీకు భవిష్యత్తులో మా పూర్తి సహకారం ఉంటుంది అని కాలనీ వాసులు అందరు కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మరియు కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డి ను ఎంతో అభిమానంతో పూల మాల, శాలువాతో సన్మానించి వారి కృతజ్ఞతను చాటుకున్నారు.ఈ సందర్భంగా కాలని చెందిన వృద్ధురాలు లక్ష్మమ్మ దివంగత మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డిని గుర్తు చేస్తూ వారు కల్వకుర్తిని అభివృద్ధి చేసిన క్రమనగానే వారు కొడుకుగా కల్వకుర్తి చైర్మన్ గా ఉండి కల్వకుర్తి ని యెంతో అభివృద్ధితో ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నారు మీరు భవిష్యత్ లో ఇంకా ఎన్నో పెద్ద పదవులు పొంది ఈ కల్వకుర్తిని ముందుకు తీసుకు వెళలనిఆమెఅన్నారు.ఈకార్యక్రమంలోపరశురాములు, కృష్ణమూర్తి, జగదీష్, ప్రభాకర్, రవీందర్ గౌడ్, దామోదర యాదవ్, వెంకయ్య, మరియు వారి దంపతులు మరియు కుటుంబ సభ్యులు మరియు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ఎంతో అవసరం



**-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**

**గజ్వేల్ జనవరి 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో ఈనెల 13వ తేదీన కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తుండగా, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ముఖ్యంగా పండగ పర్వదినాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తుండగా, సమాజాన్ని జాగృతం చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి వివిధ రకాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా సంక్రాంతి పండగ సందర్భంగా యువత, చిన్నారుల్లో ఉత్సాహం నింపే క్రమంలో కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు జంగం రమేష్ గౌడ్ ఓడియం శ్రీనివాస్ రెడ్డి అస్గర్ దప్పు గణేష్ కొడకండ్ల బాలు అరుణ్ అందిపూర్ పాలు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదకు లబ్ధి చేకూరేవిధంగా ఎంపిక జరగాలి



**- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...**

**హానుమకొండ జిల్లా (మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)జనవరి12:**ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి పేదకు లబ్ధి చేకూరేవిధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళ శిశు సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి దనసరి అనసూయ సితక్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజ్, తెల్లం వెంకట్రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కులంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, షేక్ రైజ్వాన్ బాషా, దివాకర, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, ఐటిడిఎ పి ఓ మిశ్రా, 16 నుంచి 20 వరకు ఆయా శాఖల బృందాలు క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులలో అర్హులను గుర్తించి 21 నుంచి 24 వరకు ఆయా గ్రామ సభల్లో మున్సిపల్ వార్డులలో లిస్టులను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలతో పాటు అభివృద్ధిని సంక్షేమాన్ని సమ ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదోడి కలను నెరవేర్చాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధి,పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు.కొత్త రేషన్ కార్డుల విషయాన్ని ప్రస్తావిస్తూ గత ప్రభుత్వం ఒకటి రెండు కార్డులు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు.అర్హులైన వారు ఎంతమంది ఉన్నా నాలుగు ప్రభుత్వ పథకాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వెనకడుగు వేయదన్నారు. ఎక్కడ చిన్న తప్పిదం జరగకుండా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి లబ్ధిదారున్ని ఎంపిక చేసేందుకు కలెక్టర్లు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఏ కార్యక్రమం జరుగుతుందో కలెక్టర్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొక్కుబడిగా చేయకుండా చిత్తశుద్ధితో అధికారులు ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు కలెక్టర్లు, అధికారులు కృషి చేయాలన్నారు.

## ఇల్లంతకుంట లో ఘనంగా ముగ్గుల పోటీలు



**-ఇల్లంతకుంట లో ఘనంగా ముగ్గుల పోటీలు..**

**ఇల్లంతకుంట జనవరి: 12 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని బస్టాండ్ ఆవరణలో ఆలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.బాలికలు,మహిళలు వివిధ రంగులతో చక్కని ముగ్గులు వేశారు.కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా డాక్టర్ జగన్ మెహన్ రావు,డాక్టర్ శేఖర్,రాజు శర్మ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయన్స్ క్లబ్ అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ శర్మ,ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాల్ రాజు,కోశాధికారి మొగిల్ల బాబు,పిఆర్ఓ బండారి నర్సయ్య,మీడియా ఇంచార్జ్ దయ్యాల సురేష్,యువజన సంఘం సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం



**వాజేడు జనవరి 12 మనవార్త** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులగుడెం గ్రామంలో ఆదివారం ములుగు జిల్లా ఎస్పీ పి శబరీష్ ఆదేశాల మేరకు, ఏటూరునాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ,పర్యవేక్షణలో, వెంకటాపురం సిఐ బండారి కుమార్ సూచనలు మేరకు ఆదివారం 12 జనవరి 2025 న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని జి. కృష్ణ ప్రసాద్ ఎస్సై పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులగూడెం గ్రామంలో గ్రామస్థులతో రోడ్డు భద్రత అవగాహనా సదస్సు నిర్వహించనైనది.ఈ సందర్భంగా పేరూరు ఎస్సై జి కృష్ణ ప్రసాద్ ప్రజలతో మాట్లాడుతూ రోడ్డు ప్రయాణాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి,హెల్మెట్ పెట్టుకోవడం వలన కలిగే ప్రయోజనాలు,సెల్ ఫోన్ డ్రైవింగ్,డ్రంకన్ డ్రైవ్,ఓవర్ లోడ్ వలన జరిగే ప్రమాదాలగురించి కూలంకుషంగా వివరించడం జరిగింది.అంతేకాకుండా ట్రాఫిక్ రూల్స్,రోడ్ సేఫ్టీ, డయల్ 100 నెంబర్ ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగినది.గ్రామస్థులతో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి వాహనాలు నడిపినవారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడునని సూచించారు.

# ఇందిరమ్మ రాజ్యం కాదు గుండాగిరి రాజ్యం



**-మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు....**

**ఇల్లంతకుంట జనవరి: 12 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**యాదాద్రి భువనగిరి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంపై పోలీసుల సమక్షంలో నే కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయినటువంటి ఎన్ ఎస్ యుఐ చెందిన నేతలు కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు చేయడం దాష్టికమని,కాంగ్రెస్ గుండాలు దాడులు చేస్తూ.ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తున్నారని,ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు గుండాగిరి రాజ్యం అని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక పక్కా రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని దేశంలో ప్రజలకు,ప్రతిపక్ష నాయకులకు రక్షణ లేకుండా పోతుందని మాట్లాడుతుంటే,తెలంగాణ లో మాత్రం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన పాఠశాల మిత్రులు



**వరంగల్ జిల్లా (మనవార్త ప్రతినిధి)జనవరి12:** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో అనారోగ్య రీత్యా లడే రాజు మృతి చెందారు. ఇతనికి ఇద్దరు పిల్లలు కాగా 2002 (బ్యాచ్) పదవ తరగతి పాఠశాల మిత్రులు కలసి ఇతని కుటుంబం లో పాప పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో 50 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేష్,సుమన్, రవి, తిరుపతి కృష్ణవేణి, బాబు, కట్టయ్య, చిన్న రాజు, కృష్ణ, విశ్వనాథ్, వి. రవి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులకు దళిత జర్నలిస్ట్ ఫోరం సంపూర్ణ మద్దతు



**మల్కాజ్గిరి జిల్లా జనవరి 12 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**అన్నదమ్ముల వలె ఎవరి వాటా వారు పంచుకుందాం ఎస్సీలంటే కేవలం మాదిగ, మాలలు మాత్రమే కాదు, ఎస్సీలంటే 59 కులాలు ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును, ప్రతి ఒక్కరు స్వాగతించాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల ఎల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్ లు తెలిపారు. లక్ష డప్పులు వేల గొంతుకల సమావేశానికి దళిత జర్నలిస్ట్ ఫోరం సంపూర్ణంగా మద్దతిస్తుందని ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు బోయిన్ పల్లిలోని ఏర్పాటు చేసిన సమావేశానికి, ముఖ్య అతిథిగా దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర సీనియర్ జర్నలిస్ట్ వార్త రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎస్సీలంటే కేవలం మాదిగ, మాలలు మాత్రమే కాదు అని, ఎస్సీలంటే 59 కులాలు అని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఎవరి వాటా వారు పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు - వేల గొంతుకల కార్యక్రమానికి దళిత జర్నలిస్టు ఫోరం సంపూర్ణంగా మద్దతిస్తుందని, ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిలు సాగర్, రఘురాజు, కార్యవర్గ సభ్యులు మూర్తి, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతిని మేల్కొల్పినయుగపురుషుడు స్వామి వివేకానందుడు




**జనవరి 12 మన వార్త ప్రతినిధి**

బిజెపి మాజీ బీసీ కమిషనర్ తల్లోజి ఆచారికల్వకుర్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఈరోజు స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులకు జర్నలిస్టులకు హెల్మెట్ ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తల్లోజ్ ఆచారి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని.యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారని. ఆయన ఎప్పుడు కూడా మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపినవారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరని. అందుకే మన దేశంలో ఆయన పుట్టినరోజు జనవరి 12 ను "నేషనల్ యూత్.డే"గాజరుపుకుంటారుఆయన తన ప్రసంగాలతో, సూక్తులతోపుస్తకాలతో,యువతరాన్నిఉత్తేజపరిచి,దిశానిర్ధేశం చేశారు. జీవితం నిరాశ నిస్పృహలతోనిండిపోయినప్పుడు, భయ భ్రాంతులకు గురైనపుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్ళి ఏమిచెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నపుడు ఒక్కసారి స్వామి వివేకానందకి సంబందించిన పుస్తకాలు, సూక్తులను చదవాలని వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయని. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగుతుందని. జీవితానికి అసలైన అర్ధం తెలుస్తుందని. నిద్రానమై ఉన్న భారతజాతినిమేల్కొలిపినఆమహనీయుడుయుగ పురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకూరల రవిగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బాబి దేవ్. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి, గుండూరు సర్పంచ్ కిష్టారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి,కిరణ్ రెడ్డి, శివకుమార్, మండల పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




**లక్షెట్టిపేట జనవరి 12 ( మన వార్త రిపోర్టర్ మధు చారి)** విశ్వ హిందూ పరిషత్, లక్షెట్టిపేట ప్రఖండ వారి ఆధ్వర్యంలో 12-జనవరి-2025, ఆదివారం రోజునా సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు క్రిష్ణ వేణి టాలెంట్ స్కూల్ లో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముగ్గులను ఎంపిక చేయడానికి న్యాయ నిర్ణేతలు గా పైడిపల్లిఅరుణ, పెండం శంకరమ్మా, , గొట్టిపర్తి కనకతార ,పాల్గొని, ప్రథమ, నిత్య కోలా వైష్ణవి మేదరి పేట ,ద్వితీయ గున్నాల అంజలి వెంకట్రావుపేట , తృతియా తంగళ్ళపల్లి శ్రీ నిత్య లక్షెట్టిపేట, లతో పాటు మిగతా బహుమతులకు అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగినది. వీరికి విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యం లో వీరికి చిరు సన్మానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా సిసోడియా రమేష్, చంద్ జైన్, సిసోడియా నరేష్ చందు , జిల్లా అధ్యక్షులు రెవెల్లి రాయలింగు , పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వేమూరి రమేష్ , మండల అధ్యక్షులు సూరు పటేల్, ప్రఖండ కార్యదర్శి బిరుదుల సంతోష్ కుమార్, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**-27యేళ్లతరువాత ఒకే వేదికపై కలయిక...**

**సైదాపూర్:- జనవరి 12(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర చాలా కీలకం, ఆటపాటలు, చిలిపి చేష్టలు, కష్టం, సుఖం ఇలా ఏదైనా కానీ మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేది ఒక స్నేహం మాత్రమే.ప్రతి ఒక్కరి జీవితంలొ స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హెూదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు 40మంది విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. రెండున్నర దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు, ఎక్కడెక్కడో స్థిర పడిన కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గురువులను శాలువాలు, మెమొంట్ లతో సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గురువులు విడపు శ్రీనివాస్, వేణుగోపాల్ , రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, రవిందర్, సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి,పూర్వ విద్యార్థులు మొలుగూరి తిరుపతి, దొరికేన కిషన్, నారగోని స్వామి, వర్నే చోక్కరావు, రమాదేవి, మల్లేశ్వరి, స్వరూప, కవిత, సరిత, పద్మ, గట్టయ్య, రమేష్, మల్లారెడ్డి, రాజిరెడ్డి, రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల పోటీలు యువకుల్లో ఐక్యతను పెంచుతాయి



**-డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి...**

**-యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి..**

క్రీడల పోటీలు వల్ల యువకులో ఐక్యతను చాటుతాయని డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా చౌడుర్, అమ్మపూర్ గ్రామంలో క్రికెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చౌడుర్, అమ్మాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతాయని, నేటితరం యువకులు, బాల బాలికలు చదువుతోపాటు తమకిష్టమైన క్రీడారంగంలో రాణించాలని కోరారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని, అందుకు గ్రామస్తుల సహకారం కూడా ఉండాలని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించవలసిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**హనుమకొండ జిల్లా (మనవార్తప్రతినిధి కొడిపాక శ్రీకాంత్)**: గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 5 వ డివిజన్ లోని హనుమాన్ నగర్ ఫేజ్ 1 కాలనీ లో జాతీయ యువజన దినోత్సవం ని పురస్కరించుకుని యువత కి స్ఫూర్తి ఆదర్శ ప్రాయుడు స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వివేకానందుడు. ఆధ్యాత్మిక వేత్త గా సందేశల స్ఫూర్తి తో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేక నందుని ఆదర్శంగా తీసుకుంటున్నరని. అన్నారు. స్వామి ప్రపంచ మత మహా సభ లకు హాజరై భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచ నలురీలలలకు విస్తరింప చేసిన ఘనత వివేకానందేనని యువత స్వామి వివేకనందుడి సందేశాల ను పాటిస్తూ జె జీవితం లో గొప్ప స్థాయి కి ఎదగాలని కోరారు.ఈ కార్య క్రమం లో స్టానిక కాలనీ కమిటీ సభ్యులు మొట్ల మనోహర్, వలస సారంగం,వలుస సదానందం, తడుక శ్రీకాంత్ , సిరి మల్లె ప్రవీణ్, రాజ్ కుమార్, వెంకటేష్, రవి కిరణ్, ఋషి ,వినోద్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేసిన సీఐ సైదా



**గజ్వేల్ జనవరి 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డు క్యాసారంలో ఆదివారం స్థానిక కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసిన సీఐ సైదా మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు



**గజ్వేల్ జనవరి 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ లయన్స్ క్లబ్ సభ్యులు , ఈ సందర్భంగా లయన్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మాట్లాడుతూ మహంకాళి అమ్మవారి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని, అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్ నేతి శ్రీనివాస్, లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ అమర నాగేందర్, లయన్ ఎల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

## 981 ఎస్ ఎస్ సి ఆధ్వర్యంలో వివేకానంద స్వామి జయంతి




**లక్షెట్టిపేట జనవరి 12( మన వార్త రిపోర్టర్ మధు చారి)** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 198 మిత్ర బృందం ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని స్థానిక వివేకానంద చౌరస్తా వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్ర పటానికి పులమల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా 1981 మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని వివేకనంద గారు ఒక గొప్ప మహోన్నతమైన వ్యక్తి అని భారత దేశ ఖ్యాతిని అమెరికా,ఇంగ్లాండ్ వంటి దేశాలకు ప్రసంగాల ద్వారా పరిచయం చేసిన ఘనత వారికే దక్కుతుందని,యువతకు ఆదర్శప్రాయంగా ఉంటూ, దిశ నిర్దేశం చేశారనీ,ప్రజల అభిప్రాయం మేరకు 1981 %ంంఎ% మిత్ర బృందం సలహాల మేరకు ధర్మపురి పట్టణంలో స్వామి వివేకానంద గారి నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదిపుర్ గ్రామంలో ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్



**గజ్వేల్ జనవరి 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామం లో గజ్వేల్ ఏ బి సి చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన డాక్టర్ సురేష్ రెడ్డి,అనంతరం త్రాసు వేసి ప్రారంభించిరు అనంతరం నాగరాజు, రవి,ఆర్గనైజర్ ఆధ్వర్యంలో మొదటిరోజున పరమమైన మ్యాచ్లో పోటీ లోవున్న చిన్నా కిష్టపార్,తో, అహ్మదిపుర్ పొటి చేయగా, అహ్మదిపుర్,బి టీం గెలుపొందారు ,రేండవా మ్యాచ్ లో అహ్మదిపుర్,సి, తో దిలాల్పుర్ పోటీ చెయ్యగా దిలాల్పుర్ టీం గెలుపొందారు ఈ సందర్భంగా నాగరాజు. మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి చుట్టుపక్కల కొల్గూర్, పిడిచేడు, చిన్నకిష్టాపూర్ ,తోగుట, వెంకటరావుపేట్, సింగాటం , దిలాల్పూర్ ,తోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి టోర్నమెంట్ ఆడుతున్నారని గెలుపొందిన వారికి 16, తారీకు నాడు మనీ ప్రైస్ తో పాటు ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి ఇస్తూ ,మ్యనద్ సిరిస్ మ్యనద్ మ్యాచ్ టోర్నమెంట్ బెస్ట్ అవార్డ్స్ అందజేస్తారని చెప్పారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు



**కరీంనగర్,జనవరి 13( మన వార్త ప్రతినిధి):** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు జ్యోతి నగర్ లోని వివేకానంద విగ్రహానికి బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , జిల్లాబిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , బిసి యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ లు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి లేవండి మేల్కొనండి మిమ్మల్ని మీరు మేల్కొల్పుకొని ఇతరులను మేల్కొల్పండి ఇకపై నిద్రించకండి మీరు మరణించే లోపే జీవిత పరమావిధిని సాధించండి లేవండి మేల్కొనండి గమ్యం చేరేవరకూ ఎక్కడా నిలవకండి ఎప్పటికీ జాగృతంగానే ఉండండి బలమే జీవితం, బలహీనతే మరణం ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్ప మనసున్న యువత ఈ దేశానికి కావాలంటూ యువతకు మంచి సందేశాన్ని ఇచ్చి భారత దేశం విశ్వగురువని ప్రపంచానికి చాటి చెప్పిన సద్గురువు హిందూ సనాతన ధర్మానికి నూతనావిష్కరుడు యువతకు ఆశాజ్యోతి,మార్గదర్శి స్వామి వివేకానంద అని ఆయన పోరాటాలను కొనియాడారు.

## కల్వకుర్తి బిజెపి పట్టణ అధ్యక్షులుగా గన్నోజు బాబిదేవ్



**జనవరి 12మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన గన్నోజు శివకృష్ణ (బాబిదేవ్) నియమితులయ్యారు. ఈమెరకు ఈరోజు జిల్లా కేంద్రం నాగర్ కర్నూలులో జిల్లాకు చెందిన బిజెపి పార్టీ పదవులను ప్రకటించారు. భారతదేశంలోని ప్రధానమైన జాతీయ పార్టీ అధికార పార్టీ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ పై ప్రత్యేక దృష్టిపెట్టి మెరికల్లాంటి కొత్త నాయకులను నియమిస్తుంది అందులో భాగంగా 35-45 ఏళ్ల వయసు మధ్య ఉన్న వారికి మాత్రమే ప్రధానమైన పదవులను ఇస్తున్నారు అందులో భాగంగా కల్వకుర్తి పట్టణ అధ్యక్షునిగా గన్నోజు బాబిదేవ్ ని నియమించింది త్వరలో కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికలు రాబోతున్నందున ఎలాగైనా ఈసారి మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరవేయాలనే ఉద్దేశంతో సీనియర్ నేత తల్లోజు ఆచారి ఉన్నారు పట్టణ అధ్యక్ష పదవికి తీవ్రమైన పోటీ ఉంది అన్ని కుల సమీకరణలు అంచనా వేసి తనకు నమ్మిన బంటుగా భావించి చాలా రోజులుగా పట్టణంలో చురుకుగా పనిచేస్తున్నందునా ఆయనను నియమించినట్టుగా తెలుస్తుంది. బిజెపి మాతృ సంస్థ అయినటువంటి ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్ గా ప్రయాణం మొదలుపెట్టి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ అయినటువంటి సక్ష్యంలో జిల్లా కార్యదర్శిగా కల్వకుర్తి మండల కోఆర్డినేటర్ గా పనిచేసిన అనుభవం కూడా ఉన్నది బిజెపి పార్టీలో కల్వకుర్తి పట్టణ ఉపాధ్యక్షులుగా శక్తికేంద్రం ఇన్చార్జిగాగత కొన్ని సంవత్సరాలుగా బాగా కష్టపడుతూ ఓటు బ్యాంకు లేని ఇందిరానగర్ కాలనీలో గత ఎమ్మెల్యే,ఎంపీ ఎలక్షన్లలో బిజెపికిలీడుతీసుకురావడంలో ముఖ్య పాత్రపోషించినారు ఒక ప్రముఖ పారిశ్రామికవేత్తను రాజకీయంలోకి తీసుకొచ్చిన వ్యక్తిగా గుర్తింపు కలదు కల్వకుర్తి పట్టణంలోని ఒక ఐదారు వార్డులపై ప్రభావం చూపే వ్యక్తిగా అధిష్టానం గుర్తించి కీలక సమయంలో ముఖ్యమైన బాధ్యత అప్పగించినట్టుగా తెలుస్తుంది. దీన్నిబట్టి రాబోయే స్థానిక ఎలక్షన్లలో బిజెపి గట్టి ప్రయత్నం చేస్తుందని మనం అనుకోవచ్చు.


## హిందు వాహిని యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**-సిరికొండ గ్రామం హిందు వాహిని యూత్..**

**ఇల్లంతకుంట జనవరి: 12 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండలంలోని సిరికొండ గ్రామంలో హిందు వాహిని యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హిందు వాహిని యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. బాలికలు,మహిళలు వివిధ రంగులతో చక్కని ముగ్గులు వేశారు. యూత్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు బాలికలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో ఎల్ఓసి అందుచేత



**లక్షెట్టిపేట జనవరి 12 (మన వార్త రిపోర్టర్ మధు చారి)** ధర్మపురి మండల కేంద్రానికి చెందిన మాడిశెట్టి పద్మ గారికి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి చొరవతో మంజూరు చేసిన రెండు లక్షల ఇరవై అయిదు వేల ఎల్ఓసి నీ బుదవారం రోజున ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో పద్మ కుటుంబానికి విప్ లక్ష్మణ్ కుమార్ అందజేశారు.

## పేదల ప్రజల కోసం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు..



**జమ్మికుంట, జనవరి 12( మన వార్త ప్రతినిధి):** పేదల ప్రజల కోసం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు ను టీపీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి ఏర్పాటు చేశారు. జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో విలేఖరుల సమావేశంలో టీపీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి మాట్లాడారు. పేదలకు సహాయం చేయాలని ఎంతోకాలంగా ఆలోచన చేసీ బంధుమిత్రుల,శ్రేయోభిలాషుల సహకారంతో, సొంత ప్రయోజనాలకు కాకుండా సేవా దృక్పథంతో మాన సేవా మాధవ సేవ అనే ఆలోచనతో ఈ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మా నాన్న అన్నారెడ్డి పేరిట చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశాంమని తెలిపారు. పేద ప్రజలకు సహాయం చేయాలనేది ముఖ్య ఉద్దేశ్యం మని చెప్పారు. తమ ట్రస్ట్ ద్వారా సామూహిక వివాహాలు, ప్రతి గ్రామానికి ఒక ఫ్రీజర్, 24గంటల ఉచిత అంబులెన్స్ సేవలు అందిస్తామని చెప్పారు. అన్నా చారిటబుల్ ట్రస్ట్ ను లాంచ్ చేయడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో సామూహిక వివాహాలు జరిపిస్థాం,ఈ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. వివాహాలు చేసుకోవాలనుకునే వారు ఫిబ్రవరి 10వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్ని జంటలైన వివాహాలు చేస్తాం,వివాహ సర్టిఫికెట్ కూడా తామే ఇప్పిస్తామని తెలిపారు. బంగారు పుస్తెలు, మట్టెలు, నూతన వస్త్రాలు, భోజనం, ఇతర ఖర్చులు అన్ని తామే భరిస్తామని అన్నారు. ఇది ఒక్క రోజుతో ముగిసేది కాదని,ఈ సేవలు 24గంటలు అందుబాటులో ఉంటాయన్నారు. పేద ప్రజల కోసం ఒక ఉచిత అంబులెన్స్ కూడా అందుబాటులో ఉంచుతాము,అత్యవసర సమయంలో పేద ప్రజలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. ఎవరైన పేద ప్రజలు చనిపోతే మృతదేహం పెట్టేందుకు ఫ్రీజర్లు అవసరం ఉంటాయి,ప్రతి గ్రామానికి ఒక ఫ్రీజర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. నియోజక వర్గంలోని 106గ్రామాల్లో త్వరలో ఫ్రీజర్లు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో పత్తి సమ్మిరెడ్డి, పత్తి కొండల్ రెడ్డి, పత్తి సదశివరెడ్డి, పత్తి దేవేధర్ రేడ్డి, మేకల శ్యామసుందర్ రెడ్డి, మహంకాల ప్రశాంత్ రెడ్డి, పత్తి మధు బాబు,ట్రస్ట్ సభ్యులు గా పత్తి కృష్ణారెడ్డి. వ్యవస్థాపకులు (చైర్మన్), పత్తి అనిత, పత్తి శివాని,గుండ శ్రీధర్, చింతల పానీ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 12 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )** ఆదివారం ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ వివేకానంద జయంతి, దేశ యువత దినోత్సవాన్ని, అత్యంత గౌరవంతో జరుపుకుంటున్నాం. స్వామి వివేకానంద గారి జీవితం, తత్వాలు, మరియు సందేశాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆయన చెప్పిన "యువత దేశాన్ని నిర్మించగల శక్తి" అనే మాటలు మనందరికి శాశ్వత స్ఫూర్తిని అందించాయి అన్నారు,స్వామి వివేకానంద గారు "ఉన్నతమైన లక్ష్యాలను తీసుకోండి, మీ ఆలోచనలను, మీ శక్తిని, మీ ప్రయత్నాలను అన్ని వాటిని ఆ లక్ష్యం మీద కేంద్రీకరించండి" అని చెప్పారు. ఈ సందేశం యువతకు ఒక జ్వాలగా మారి, సమాజ సేవలో తమ పాత్రనువిశిష్టంగాసృష్టించుకోవడానికి దారితీస్తుంది, అన్నారుఈ సందర్భంగా, యువతను ప్రోత్సహిస్తూ చెబుతున్నది ఏమిటంటే:ఆత్మవిశ్వాసం: మీ శక్తులపై నమ్మకం పెట్టుకోండి. పనితీరులో నిబద్ధత: మిమ్మల్ని మీరునిరంతరంమెరుగుపరచుకోండి తెలిపారు, ఈ కార్యక్రమంలో బార్ కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు సాదిక్ పాషా, నల్లమల ప్రతిభ ఎస్ ప్రవీణ్ కుమార్ దూదిపాల రవికుమార్, న్యాయవాది పరిషత్ బాధ్యులు,ఏ రాంప్రసాదరావు, జి వి కే మనోహర్రావు, పాతూరి పాండురంగ విటల్,ఎమ్ దేవేందర్, కృష్ణ ప్రసాద్ సీనియర్, జూనియర్ తదితరులు పాల్గొన్నారు.

## కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా కొట్టాల యాదగిరి ముదిరాజ్



**గజ్వేల్ జనవరి 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో అఖిలభారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు వీరేంద్ర కశ్యప్ కోలి అధ్యక్షతన జరిగిన అఖిలభారత కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సమావేశంలో గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన కొట్టాల యాదగిరి ముదిరాజును జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు ఈ మేరకు నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షులు వీరేంద్ర కశప్ కార్యనిర్వాక అధ్యక్షులు రొటాం భూపతి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లయన్ హనుమంతు ముదిరాజ్ సమక్షంలో అందజేశారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు పదిమంది ప్రతినిధులు హాజరు హాజరు కాగా తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న కొట్టాల యాదగిరి ముదిరాజును కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు.

## 13 వ వార్డ్ కౌన్సిలర్ సహనాజ్ సమీర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**గజ్వేల్ జనవరి 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో స్థానిక కౌన్సిలర్ సహనాజ్ సమీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాట్లాడుతూ 13వ వార్డులో స్థానిక కౌన్సిలర్ సేహనాజ్ సమీర్ ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాలుగా ప్రతి సంక్రాంతికి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నాయకులు గంగిశెట్టి రాజు, గాడి పల్లి శ్రీనివాస్, నక్క రాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్, ఆంజనేయులు, ఎడెల్లి శ్రీనివాస్, అజార్,గాజుల శ్రీనివాస్, జంగం రమేష్,అశోక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పూసల సంఘం అధ్యక్షులుగా పట్టేం తిరుపతి ..

**జమ్మికుంట, జనవరి 12( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంటలో పూసల సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షులుగా పట్టేం తిరుపతి, ఉపాధ్యక్షులుగా ముదురుకోల వెంకటేశం, క్యాషియర్ గా నాగిశెట్టి కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగిశెట్టి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పట్టెం సంపత్ కుమార్ ,గౌరవ అధ్యక్షులు ముద్రకొల రాజు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## చిలుకానగర్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ఉప్పల్ , జనవరి 12, మన వార్త**
చిల్కానగర్ చౌరస్తాలో స్వామి వివేకానంద యువక్ సంఘ్ ఆధ్వర్యంలో వివేకానంద 162 వ జయంతి వేడుకలు సంఘ్ అధ్యక్షుడు ఈరెల్లి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇంద్రాల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై. కొండల్ రెడ్డి, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్,బేతి సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అరటికాయల భాస్కర్ ముదిరాజ్,స్థానిక చిలుకానగర్ నాయకులు మొట్టె పున్నం రాజు, గోనే శ్రీకాంత్, దేవసాని బాలచందర్, దూదేకుల మౌలాలి, మాడుగుల శ్రీనివాస్ యాదవ్, ఎర్ల కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువక్ సంఘ్ అధ్యక్షుడు ఈరెల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద మాటలు తూటాల కంటే వేగంగా ప్రయాణిస్తాయని, అంతకు మించిన వేగంతో మన ఆలోచనలను మార్చి మనలో ధైర్యాన్ని నింపుతాయని తెలిపారు. నా ఆశలన్నీ నవతరం పైనే, మనకిప్పుడు కావలసింది ఇనుప కండరాలు ఉక్కు నరాలు అంటూ యువతను స్వామి వివేకానంద జాగృతం చేశారని గుర్తు చేశారు. ఈ వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడానికి తగిన సలహాలు సూచనలు ఇచ్చినటువంటి యువక్ సంఘ్ ముఖ్య సలహాదారుడు ముక్కాల రామకృష్ణ ముదిరాజ్ కు, యువక్ సంఘ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ముఖ్య అతిథులు అందరికీ, స్థానిక నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

## పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి..




**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు...**
**జమ్మికుంట, జనవరి12(మనవార్త )**
జమ్మికుంట పట్టణంలో ఆదివారం రోజున పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పెరుగు అశోక్ అధ్యక్షతన గ్రామపంచాయతీ యూనియన్ మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పండుగ పూట కూడా గ్రామపంచాయతీలో వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని, మండల అధికారులకు కార్మికులతో పనులు చేయించుకునే దానిమీద ఉన్న శ్రద్ధ వేతనాలు చెల్లించడంలో మాత్రం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు, ఒకపక్క పంచాయతి రాజ్ శాఖలో, వందల కోట్ల నిధులు మూలుగుతున్నప్పటికీ, కొన్ని గ్రామపంచాయతీలో మాత్రం రెండు నెలల నుండి ఆరు నెలల వరకు జీతాలు పెండింగ్ పెడుతున్నారని, సంక్రాంతి పండుగ పూట కూడా పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం జనవరి ఒకటో తేదీనే పంచాయతీ కార్మికులకు నేరుగా జీతాలు అకౌంట్లో పడతాయని చెప్పి, ఆచరణలో మాత్రం అమలు కావడంలేదని, పంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేసేంతవరకు, కనీస వేతన 26,000 ఇచ్చే అంతవరకు, మల్టీ పర్పస్ జీవోను రద్దుచేసి కేటగిర్ల వారిగా పనులు చేపించేంతవరకు, ప్రమాదవశాస్తూ మరణించిన కార్మికుల కుటుంబాన్ని పది లక్షలు అందించాలని, తదితర డిమాండ్లు పరిష్కారం చేసేంతవరకు, దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మ్యాకమల్ల రాము, కుమార్, సారయ్య, కే ఆదిరెడ్డి, సంపత్, భద్రయ్య, రమేష్, రవి, సతీష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 12( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్)**
జిల్లా వ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగ సకల సంపదలతో విరజిల్లాలని. కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావడంతో పాటు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అన్నారు. అలాగే గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



**జమ్మికుంట,జనవరి 12( మన వార్త ప్రతినిధి)**
జమ్మికుంట పట్టణంలోని కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య సంఘం యువజన నాయకుడు తంగళ్ళపల్లి శ్యామ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద అతి చిన్న వయసులోనే ప్రపంచ మహాసభలు జరుగుతున్న చికాగో నగరంలో ప్రసంగిస్తూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పి ప్రపంచ దేశాల్లో గొప్ప పేరు ప్రఖ్యాతలు సంపాదించారని అన్నారు. బలమే జీవనం బలహీనతే మరణం అన్నారని గుర్తు చేశారు.ప్రజలందరూ కూడా ఐకమత్యంగా ఉండి దేశ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని సమాజంలో మంచి పేరు, ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని తెలియ జేశారని అన్నారు.యువత వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో యాద శ్రీధర్,కిషోర్, రాజేష్, అజయ్, సురేష్, వినయ్ ఆర్యవైశ్య యువజన సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ మ్యాన్ కార్మికుల సమావేశం



**-మా సమస్యలను వెంటనే పరిష్కరించాలి...**
**హన్మకొండ, జనవరి12(మనవార్త )**
హన్మకొండ లో తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్స్ యూనియన్(సీఐటీయూ ) ఆధ్వర్యంలో అన్ మ్యాను కార్మికుల సమస్య ల పైన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి హుజురాబాద్ డివిజన్ అన్ మ్యానుడు కార్మికులు శ వ క ు ం వ ా ం ్ , వెంకటేష్,రవి,రాజు,మల్లికార్జున్, సుధాకర్, శ్రవణ్ అందరు కార్మికులు పాల్గొని అన్ మ్యానుడు కార్మికులను విద్యుత్ సంస్థ లో విలినం చేయాలని అర్టిజన్ గా గుర్తించాలని విద్యుత్ షాక్ గురి అయి చని పోయిన కార్మికుల కుటుంబలను విద్యుత్ సంస్థ అదుకొవలని కోరారు .అదే విదంగా గౌరవ ఎన్ పి డి సి ఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి కి ధన్యవాదాంలు తెలిపారు.అన్ మ్యాను కార్మికుల కు స్కేలు వేతనల్ ఇచ్చే అందుకు నిర్ణయం తీసుకున్నందుకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమనికి సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువల స్వామి, ఎన్ పి డి సి ఎల్ అధ్యక్ష కార్యదర్శులు , ఆంజనేయులు వెంకట్రాజు కంపెనీ గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కంపెనీ వైసు ప్రసిడెంట్ ప్రసాదు, హుజురాబాద్ డివిజన్ సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# సినిమా అంతా నవ్వులే..




ఇది నా 76వ సినిమా. అనిల్ రావిపూడి వండర్‌ఫుల్ స్క్రిప్ట్ ఇచ్చారు. సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. నా అభిమానులు నన్నెలా చూడాలని కోరుకుంటారో..ఇందులో అలా కనిపిస్తా. అనిల్ ప్రతిసీన్ అద్భుతంగా తీశాడు. సినిమా అంతా నవ్వులే ఉంటాయి. నిర్మాతలు చాలా హ్యాపీగా ఉన్నారు. పనిచేసిన వారంతా ప్రాణం పెట్టి పనిచేశారు. సంక్రాంతికి వస్తున్నాం.. మీరంతా ఫ్యామిలీలతో రావాలి. మామూలుగా ఉండదు ఎంజాయిమెంట్.’ అని అగ్ర హీరో వెంకటేశ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మించిన చిత్రం ‘సంక్రాంతికి వస్తున్నాం’. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ‘సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్‌బస్టర్ మ్యూజికల్ నైట్ ఈవెంట్’ని మేకర్స్ గ్రాండ్‌గా నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడారు. ‘సంక్రాంతికి వస్తున్నాం’ మీరంతా కొత్తగా ఫీలయ్యే కామెడీ ఫిల్మ్. చాలా డిఫరెంట్‌గా ట్రైచేశాను. నా ఏడు సినిమాలు హిట్స్ చేశారు. ఇప్పుడు ఎనిమిదో సినిమాతో వస్తున్నా. ఇది నా కెరీర్‌లో బెస్ట్ ఎంటైర్టైనర్. మరో బ్లాక్‌బస్టర్ పక్కా. వెంకటేశ్ ఒక టీచర్‌లా, ఒక ఫ్రెండ్‌లా, సడన్‌గా స్టూడెంట్‌లా, మరోవైపు పెద్దమనిషిలా అనిపిస్తారు. ఒక వ్యక్తిలో ఇన్ని క్వాలిటీస్ వుండటం నాట్ ఏ జోక్. వెంకటేష్‌గారితోపాటు పనిచేసిన అందరూ నాకు ఎనర్జీనిచ్చి ముందుకు నడిపించారు. జనవరి 14న మిస్ అవ్వద్దు. హిస్టరీలో వెంకీసార్ ఫ్యామిలీ నేపథ్యంలో వచ్చిన ప్రతి సినిమా బ్లాక్‌బస్టరే. ఇదీ అంతే..’ అని అనిల్ రావిపూడి నమ్మకం వెలిబుచ్చారు. బ్లాక్‌బస్టర్ ఆన్‌ది వే.. అంటూ దిల్‌రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా చిత్ర యూనిట్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.